

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 4 | సంచిక : 302 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : 16 - 05 - 2025 | పేజీలు : 5


## పారిశ్రామిక రంగంలో వేగం పెంచిన ఆంధ్రప్రదేశ్

**- రూ.33,720 కోట్ల పెట్టుబడులకు SIPB ఆమోదం**
**- 35 వేలకుపైగా ఉద్యోగాలు**

**అమరావతి, మే 15 (జనస్వరం) :** రాష్ట్రంలో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శకత, పెట్టుబడులకు అనుకూలమైన విధానాల కారణంగా దేశీయ మరియు విదేశీ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌పై భారీగా ఆసక్తి చూపుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు ప్రాజెక్టుల స్థాపన దిశగా వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం సచివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 6వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (SIPB) సమావేశంలో రూ.33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడుల ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటివరకు జరిగిన ఆరు SIPB సమావేశాల్లో మొత్తం 76 ప్రాజెక్టులకు సంబంధించి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు SIPB ఆమోదం తెలిపింది. వీటి ద్వారా సుమారు 4,50,934 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ప్రాజెక్టుల పురోగతిపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టును స్థల మంజూరు నుండి ప్రారంభోత్సవం వరకు ప్రతి దశను డాష్‌బోర్డ్ ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. పెట్టుబడులు మరియు ఉద్యోగ అవకాశాలను కలిపిన సమాచారం కోసం ప్రత్యేక పోర్టల్ రూపొందించాలని చెప్పారు. టూరిజం రంగంపైనూ ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో 50 వేల హోటల్ గదులను అందుబాటులోకి తేవడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమైన దేవాలయ ప్రాంతాల్లో వసతి సౌకర్యాలు కల్పించడం, గోదావరి మరియు కృష్ణా నదుల వద్ద హారతుల కార్యక్రమాల ప్రత్యేకతను పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. SIPB ఆమోదించిన ప్రాజెక్టులలో, ఇండస్ట్రీ & కమర్స్ విభాగంలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ (అనకాపల్లి) రూ.1,560 కోట్లు, భారత్ ఎలక్ట్రానిక్స్ (శ్రీ సత్యసాయి) రూ.1,400 కోట్లు, పీయూఆర్ ఎనర్జీ (కర్నూలు) రూ.1,286 కోట్లు, బ్లూ జెట్ హెల్త్‌కేర్ (అనకాపల్లి) రూ.2,300 కోట్లు, జుపిటర్ రెన్యూవబుల్స్ (అనకాపల్లి) రూ.2,700 కోట్ల ప్రాజెక్టులు ఉన్నాయి. టెక్స్‌టైల్ విభాగంలో రాంభద్ర ఇండస్ట్రీస్ (తణుకు) రూ.228 కోట్లు, మోహన్ స్పింటెక్స్ (కృష్ణా) రూ.482 కోట్లు, ఏటీసీ టైర్స్ (అనకాపల్లి) రూ.1,779 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. APIIC విభాగంలో వింగ్‌టెక్ మొబైల్ (తిరుపతి) రూ.1,061 కోట్లు, అలీప్ కుప్పం (చిత్తూరు) రూ.5 కోట్లు ప్రతిపాదించారు. ఎనర్జీ విభాగంలో నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ (ఏలూరు) రూ.150 కోట్లు, దేశ్‌రాజ్ సోలార్ (అనంతపురం) రూ.2,920 కోట్లు, ఆంప్లస్ ఎనర్జీ (కడప) రూ.3,941 కోట్లు, బొండాడ ఇంజినీరింగ్ (అనంతపురం) రూ.9,000 కోట్ల పెట్టుబడులు పొందాయి. టూరిజం విభాగంలో బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ (తిరుపతి) రూ.150 కోట్లు, స్రవంతి హోటల్స్ (తిరుపతి) రూ.327 కోట్లు, వరుణ్ హాస్పటాలిటీ (విశాఖపట్నం) రూ.899 కోట్లు పెట్టుబడులు ఖరారు అయ్యాయి. ఐటీ విభాగంలో డైకిన్ ఇండియా (శ్రీసిటీ) రూ.2,475 కోట్లు, సెన్సోరెమ్ ఫోటోనిక్స్ (కర్నూలు) రూ.1,057 కోట్ల ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ పెట్టుబడులన్నింటి ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక, పర్యాటక, ఐటీ, ఎనర్జీ మరియు టెక్స్‌టైల్ రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగనున్నట్లు అధికారులు తెలిపారు.




## డిప్యూటీ సీఎం పవన్‌ను తిరంగా ర్యాలీకి రావాలని పురందేశ్వరి పిలుపు

**- ఆపరేషన్ సిందూర్, భారత జవాన్లకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా బీజేపీ తిరంగా ర్యాలీ**
**- విజయవాడలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని పురందేశ్వరి నిర్ణయం**
**- తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కూటమి నేతలకు పురందేశ్వరి ఆహ్వానం**
**- డిప్యూటీ సీఎం పవన్‌కు ఫోన్ ద్వారా ర్యాలీలో పాల్గొనాలని పిలుపు**

ఆపరేషన్ సిందూర్, భారత జవాన్లకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా బీజేపీ తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంతో విజయవాడలోనూ తిరంగా ర్యాలీ నిర్వహించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిర్ణయించారు. రేపు (శుక్రవారం) ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ జరగనుంది. ఈ క్రమంలో తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కూటమి నేతలను పురందేశ్వరి ఆహ్వానించారు. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఆమె ఫోన్ చేసి, ర్యాలీలో పాల్గొనాలని కోరారు. దీంతో పురందేశ్వరి పిలుపు మేరకు జనసేనాని ఈ ర్యాలీలో పాల్గొంటానని చెప్పారు. ఇక, ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు కూడా పాల్గొంటారని పురందేశ్వరి వెల్లడించారు.





## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. ప్రభుత్వాధికారులపై సుప్రీంకోర్టు సీరియస్

**- విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**
**- పర్యావరణ నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలన్న న్యాయస్థానం**
**- నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందన్న ధర్మాసనం**

**హైదరాబాద్ మే 15 (జనస్వరం) :** హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించినా ఊరుకునేది లేదని ధర్మాసనం హెచ్చరించింది. అలాగే పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇక, కేంద్ర సాధికారిక సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది సమయం కోరారు. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై నమోదైన కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు తెలపగా... ఈ పిటిషన్‌తో కలిపి



విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. వేరే పిటిషన్ దాఖలు చేసుకోవాలని కోరారు. తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించినా ఊరుకునేది లేదని ధర్మాసనం హెచ్చరించింది. అలాగే పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం న్యాయవాది సమయం కోరారు. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై నమోదైన కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు తెలపగా... ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. వేరే పిటిషన్ దాఖలు చేసుకోవాలని కోరారు. తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## రేషన్ వ్యవస్థ బలోపేతానికి అందరం కలిసి పని చేద్దాం

**అమరావతి, మే 15 (జనస్వరం) :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)ను మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో చౌక దుకాణాల అసోసియేషన్ ప్రతినిధులు, మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండీయూ) ఆపరేటర్లతో నేడు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక పల్లెలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం కోసం పేద ప్రజలు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిత్యావసరాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం కిలో బియ్యాన్ని రూ. 46.10 పైసలు వెచ్చించి కొనుగోలు చేసి, లబ్ధిదారులకు అందిస్తోందని మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 29 వేల చౌక దుకాణాల ద్వారా నెలకు 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం, 6,500 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి, పారదర్శకంగా నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సహకారంతో ముందుకు సాగుతుందని ఆయన హామీ ఇచ్చారు.



ఈ వ్యవస్థలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మన్వీర్ జిలాని, వివిధ జిల్లాల నుంచి వచ్చిన చౌక దుకాణాల సంఘం ప్రతినిధులు, ఎండీయూ ఆపరేటర్లు పాల్గొన్నారు. వారు తమ సమస్యలను, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## 9 భారత ఎయిర్ పోర్టుల్లో టర్కీ సంస్థ కాంట్రాక్టు కట్!

దేశంలోని తొమ్మిది ప్రధాన విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందిస్తున్న టర్కీ సంస్థకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. టర్కీకి చెందిన సెలెబి నాస్ సంస్థకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ భద్రతా విభాగం బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) గట్టి షాకిచ్చింది. "జాతీయ భద్రత దృష్ట్యా సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇచ్చిన సెక్యూరిటీ క్లియరెన్స్‌ను డైరెక్టర్ జనరల్, బీసీఏఎస్‌కు ఉన్న అధికారాల మేరకు తక్షణమే రద్దు చేస్తున్నాం" అని మే 15న జారీ చేసిన ఉత్తర్వుల్లో బీసీఏఎస్ పేర్కొంది. ఈ నిర్ణయంతో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్, కన్నూర్, చెన్నై, గోవాలోని మోపా విమానాశ్రయాల్లో సెలెబి అందిస్తున్న సేవలకు ఆటంకం కలగనుంది. విదేశీ విమానయాన సంస్థలకు, కార్గో ఆపరేటర్లకు కూడా సెలెబి సేవలు అందిస్తోంది. విశాఖపట్నం విమానాశ్రయంలో కూడా కార్యకలాపాలు ప్రారంభించేందుకు సంస్థ ప్రయత్నిస్తోందని అధికారులు తెలిపారు. విమానాశ్రయంలో కూడా కార్యకలాపాలు ప్రారంభించేందుకు సంస్థ ప్రయత్నిస్తోందని అధికారులు తెలిపారు.

## జీవితం - వి "చిత్రం"




## ఈరోజు పంచాంగం వేళలు

**తేదీ : 16 మే 2025**
**తిథి : శుద్ధ విదియ ( మ : 2.01 వరకు )**
**నక్షత్రం : ధనిష్ట ( తె 5.52 వరకు )**
**బ్రహ్మముహూర్తం : తె 5.16 నుండి తె 6.01 వరకు**
**రాహుకాలం : ఉ 11.08 నుండి మ 12.33 వరకు**
**యమగండం : మ 3.24 నుండి సా 4.49 వరకు**
**వర్జ్య కాలం : మ 12.37 నుండి మ 2.17 వరకు**

## ఈరోజు నమాజ్ వేళలు

**తేదీ : 16 మే 2025**
**ఫజర్ : 5.35 ఉదయం**
**సూర్యోదయం : 6.48 ఉదయం**
**జొహర్ : 12.34 మధ్యాహ్నం**
**అసర్ : 3.52 సాయంత్రం**
**మఘ్రిబ్ : 6.19 సాయంత్రం**
**ఇష : 7.32 సాయంత్రం**







# హలో ఏపీ.. వై నాట్...

## ఎడిటోరియల్

సరిగ్గా ఏడాది క్రితం అంటే మే 13, 2024 న ఆంధ్రప్రదేశ్ లో ఇటు అసెంబ్లీ అటు పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. 'వై నాట్ 175' అంటూ వైసీపీ, 'సైకో పోవాలి సైకిల్ రావాలి' అంటూ టీడీపీ, 'హలో ఏపీ బై బై వైసీపీ' అంటూ జనసేన హోరాహోరీ ఎన్నికల ప్రచారాలు చేసాయి. అయితే 2019 నుంచి 2024 ఎన్నికల వరకు నాటి ప్రభుత్వం వైసీపీ అవలంభించిన నియంత పాలనకు విసిగిపోయిన టీడీపీ, జనసేన, బీజేపీని కలుపుకుని కూటమిని ఏర్పాటు చేసారు. అయితే అటు కూటమి నేతలు కూడా ఆశ్చర్యపడేలా, వైసీపీ శ్రేణులు సైతం ఊహించలేని విధంగా ఏపీలో పోలింగ్ నడిచింది. ఎన్నడూ లేని విధంగా ఇతర దేశాల నుండి కూడా తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యులు ఏపీకి తరలి వచ్చారు. బాబు అరెస్టు, పవన్ నిర్బంధాలతో ఆయా పార్టీల శ్రేణులతో పాటుగా సాధరణ ప్రజానీకం కూడా వైసీపీ దుస్సాహసాలకు బదులు చెప్పాలని భావించారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి 175 స్థానాలలో పోటీ చేయగా అందులో 164 స్థానాలను గెలుచుకుని 93% స్ట్రైక్ రేట్ తో ఆంధ్రప్రదేశ్ చరిత్ర చూడని విజయాన్ని కూటమి సొంతం చేసుకుంది. అలాగే వై నాట్ 175 అంటూ విర్రవీగిన వైసీపీ కేవలం 11 స్థానాలకు పరిమితం అయ్యి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. దీనితో కేవలం బటన్లు నొక్కి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే చాలు ఇక రాబోయే 30 ఏళ్ళు మనదే అధికారం అనుకున్న నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనలను పటాపంచలు చేస్తూ, అలాగే నాటి వైసీపీ నాయకుల ఉన్మాద చర్యలకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీ ని పాతాళంలోకి తొక్కారు. అలాగే రాష్ట్ర పరువుకి ఇక్కడి ప్రజల గుర్తింపుకి నాందిగా చెప్పబడే రాజధాని అమరావతిని అరణ్యంగా మార్చి వైసీపీ ఆడిన మూడు ముక్కలాటకు ఏపీ ప్రజలు మూడు రంగుల వైసీపీ జెండాను మూడు ప్రాంతాలలోను అటు



విశాఖ, ఇటు అమరావతి, ఇక కర్నూల్ లో సైతం నామరూపాలు లేకుండా ఓడించారు. ఐదేళ్ల వైసీపీ అన్యాయాలను, అరాచకాలను, విధ్వంసాలను మౌనంగా చూస్తూ సమయం కోసం వేచి చూసిన ప్రజలు మే 13 2024 న తమ ఓటుతో వైసీపీ నోటికి సమాధానం చెప్పారు. టీడీపీ పోటీ చేసిన 144 స్థానాలలో 135 స్థానాలలో విజయ సాధించింది. అలాగే జనసేన పోటీ చేసిన 21కి 21 నెగ్గి 100 % స్ట్రైక్ రేట్ తో దేశ చరిత్రలోనే సరికొత్త రికార్డు ను సొంత చేసుకుంది. ఇక బీజేపీ పోటీ చేసిన 10 స్థానాలకు గాను 8 చోట్ల విజయ కేతనం ఎగరేశారు. ఈ తరహా విజయాన్ని కానీ, ఈ తరహా పోలింగ్ విధానాన్ని కానీ ఆంధ్రప్రదేశ్ ఇతివరకెప్పుడు చూడలేదు. ఇది ఒక చరిత్రనే చెప్పాలి. "హలో ఏపీ..వై నాట్..సైకో పోవాలి" అనే ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పారు. దీనితో గెలిచిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకే కాదు 11 సీట్లతో ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని వైసీపీ కి కూడా మే,13,2024 ఎన్నటికీ మరిచిపోలేని రోజనే చెప్పాలి.

## అనాధ వృధ్ధులకు అన్నదానం

**పులివెందుల మే,15 (జనస్వరం) :** వేంపల్లి గండిరోడ్డులో ఉన్న మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృధ్ధాశ్రమంలో అనాధవృధ్ధులకు గురువారం అన్నదానం నిర్వహించారు. వైకాపా మండల ఉపాధ్యక్షుడు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ తల్లి కంపరాజు లక్ష్మిదేవమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు అనాధవృధ్ధులకు అన్నదానం, పండ్లు-స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, వారికి అండగా నిలవాలన్నారు. తమ తల్లి ద్వితీయ వర్ధంతి వేడుకలు అనాధ వృధ్ధుల మధ్య జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ అనాధవృధ్ధులకు చేయూత అందించాలని కోరారు. మానవ సేవే మాధవ సేవగా భావించి, సమాజంలోని నిస్సాహాయులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సంజీవ కుమార్ గౌడ్, విజయభాస్కర్ గౌడ్, ఆశ్రమ నిర్వాహకుడు, తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు గొర్రెలకాపరి మృతి



**పులివెందుల మే 15 (జనస్వరం) :** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం కోరవానిపల్లి గ్రామంలో ఉండే గొర్ల కాపరి అయినా బొబ్బూరి చంద్రశేఖర్ 26 సంవత్సరాల వ్యక్తి పిడుగు పడి మరణించడం జరిగింది. ఆళ్లగడ్డ మండలం చిన్న భోద నం తిప్పనపల్లె గ్రామాల మధ్య తన గొర్ల దొడ్డి దగ్గర గొర్రెలకు కాపలా ఉంటూ రాత్రి నిద్రిస్తుండగా బుధవారం రాత్రి ఉరుము మెరుపులతో కూడిన వర్షాలు కారణంగా పిడుగు పడి మరణించడం జరిగింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 41వ డివిజన్ లో ఘనంగా సిసి రోడ్లు ప్రారంభోత్సవము



**నెల్లూరు, మే 15 (జనస్వరం) :** నెల్లూరు రూరల్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 339 పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా నెల్లూరు రూరల్ 41వ డివిజన్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం అత్యుత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టిడిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ – "నెల్లూరు రూరల్ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు 41వ డివిజన్ ప్రజలు, టిడిపి నాయకులతో కలిసి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది," అని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఒకే రోజు 339 పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభివృద్ధి దిశగా వేగంగా దూసుకుపోతున్నారని తెలిపారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొమరగిరి మహేంద్రబాబు, అద్దంకి కృష్ణ, కువ్వాకొల్లు బాబ్జి, కె.ఎం. ప్రసాద్, పూల శ్రీను, అమావాస్య రమణయ్య, చలం చర్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




## వడ్లమూడి పాత ఇరుకు వంతెన ప్రమాదాలకు నిలయం

### - తక్షణమే పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

**సర్వేపల్లి, మే 15 (జనస్వరం) :** నియోజకవర్గంలో ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారిన వడ్లమూడి పాత వంతెనను జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పరిశీలించారు. వెంకటాచలం నుంచి కసుమూరు మీదుగా వడ్లమూడి వెళ్లే రహదారిపై, వడ్లమూడి సమీపంలో ఉన్న ఈ వంతెన ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు తెలియజేయడంతో ఆయన పరిశీలన చేశారు. ఇటీవలే ఈ మార్గం రెండు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చెందినప్పటికీ, వడ్లమూడి చెరువు కాలవపై ఉన్న చిన్నపాటి ఇరుకు వంతెన మాత్రం ప్రాణాంతక మలుపుగా మారింది. ఈ వంతెనకు ఎటువంటి రక్షణ గోడలు లేకపోవడం వల్ల, మలుపు దాటే వాహనాలు అదుపుతప్పి కాలవలో పడిపోయిన ఘటనలు ఇప్పటికే చోటు చేసుకున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వంతెనను ఉపయోగించుకుంటూ పశువులు కూడా మేత కోసం వెళ్లే సందర్భాల్లో ఒకదానిని ఒకటి తోసుకోవడం వల్ల కాలవలో పడిపోతున్న ఘటనలు కూడా నమోదవుతున్నాయని వివరించారు. వంతెనను వెడల్పుగా నిర్మించి, పక్కన రక్షణ గోడలు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని బొబ్బేపల్లి సురేష్ నాయుడు అన్నారు. ఈ అంశాన్ని సర్వేపల్లి శాసన సభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన బొబ్బేపల్లి సురేష్, వంతెన విస్తరణ, రక్షణ గోడల నిర్మాణం తదితర అంశాలపై ఆయనతో చర్చించారు. శీఘ్రమే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని సోమిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటే సుధాకర్, ఉప్పల నరసింహులు, బాబులు, శ్రీను, నరేష్, రవి, సుధా సురేష్, వెంకటేష్, వేణు, నాని తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు అధికారులు స్పందించి తక్షణమే చర్యలు



తీసుకోవాలని కోరుతున్నారు.

## అనంతపురం జిల్లాలో మంత్రివర్యుల పర్యటన : జిల్లాకు చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం

**అనంతపురం, మే 15 (జనస్వరం) :** మంత్రి నారా లోకేష్ మూడు రోజుల పర్యటన నిమిత్తం అనంతపురం జిల్లాకు చేరుకున్నారు. ఇవాళ మధ్యాహ్నం 1.23 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో గుత్తి మండలం బేతపల్లికి చేరుకున్న ఆయనకు ఘన స్వాగతం లభించింది. మంత్రి లోకేష్‌ను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, శ్రావణి, జయరాం, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్ధసారథి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎడిసీసీ చైర్మన్ ముంటీమడుగు కేశవ్ రెడ్డి, టీడీపీ నాయకులు మురళీ, రామలింగారెడ్డి, పశుపుల శ్రీరామ్ రెడ్డి తదితరులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజులపాటు జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.





## నాపై దాడి చేసిన పల్లా శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి

**- టిడ్కో ఇల్లు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి**
**- టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల ఈఎంఐ ప్రభుత్వ చెల్లిస్తుందని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది**
**- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్**

**విశాఖపట్నం, మే 15 (జనస్వరం) :** విశాఖపట్నం, మే 15 (జనస్వరం) : రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన టిడ్కో ఇల్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ డిమాండ్ చేశారు. లబ్ధిదారులు బ్యాంకు రుణాలకు చెందిన ఈఎంఐ కూడా ప్రభుత్వ చెల్లిస్తుందని అసెంబ్లీ సాక్షిగా బిజెపి ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వ ప్రకటించింది. గురువారం ఆయన జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేసి అనంతరం మీడియాతో మాట్లాడారు. 2,68,000 వేల మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరు లక్ష రూపాయలు చొప్పున 2017లో టిడ్కో ఇంటి కోసం చెల్లించాలన్నారు, మిగిలిన దానికి బ్యాంకు రుణం ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈఎంఐ తో పాటు వడ్డీతో కలిపి రూ.5000 లబ్ధిదారులు కడుతున్నారన్నారు. దీనివల్ల 10,72,000 మంది ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయమే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అసెంబ్లీలో ప్రస్తావించినప్పుడు ఈఎంఐ ప్రభుత్వమే కట్టే విధంగా సంబంధించిన మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. నిధులన్నీ అమరావతికి మళ్ళిస్తున్నారని, ముందుగా టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని తాను డిమాండ్ చేస్తున్నన్నారు. టిడ్కో ఇళ్ళు ఇచ్చేవరకు తాను పోరాటం కొనసాగిస్తున్నారు. కాంటాక్ట్ లు ఎవరు టిడ్కో ఇల్లు నిర్మాణానికి ముందుకు రావట్లేదు అని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం మొదలు పెట్టింది కాబట్టి దీన్ని ఈ ప్రభుత్వమే పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ నా పై అరాచక శక్తితో దాడి చేయించారని, వందలాది మంది నన్ను హత్య చేసేందుకు వచ్చారని తెలిపారు. ఒక బాధ్యత గల పౌరుడిగా ఏప్రిల్ 24న ఢిల్లీలో సిబిఐకు, కేంద్ర హోంమంత్రికి పల్లా శ్రీనివాస్ చేస్తున్న భూదందాలు కేంద్ర ప్రభుత్వం ఆస్తులు కబ్జాలపై ఒక నివేదిక తయారు చేసి సమర్పించడం అయినది, పల్లా శ్రీనివాస్ తనను హతమార్చడానికి ప్రయత్నం చేస్తున్నారని, హోటల్ సిసి ఫుటేజ్ పరిశీలిస్తే పూర్తి విషయాల బయటపడతాయని చెప్పారు. అదేవిధంగా స్పీకర్ దృష్టికి తీసుకెళ్లినన్నారు. ఈ దాడికి సంబంధించిన వీడియోలు



విడుదల చేయాలని, పల్లపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాను అన్నారు. తాను వ్యక్తిగతంగా పల్లా పై పోరాటం చేస్తున్నానని, ఇది టిడిపి పై పోరాటం కాదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఉన్న బి.వి.రామ్ రాజకీయంగా చనిపోయాడని, ఇక పై నేను ప్రజల తరపున పోరాటం చేస్తానన్నారు. రాజకీయాలను ముందుండి నడిపిస్తానని చెప్పారు.

## నిపుణుల భవన కార్మికులే నిర్మాణ నాణ్యతకు మూలం

**- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**
**- అమరావతిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (NAC) ఏర్పాటుకు చర్యలు**
**- హైదరాబాద్ NAC సందర్శించిన ఎంపీ కేశినేని, ఏబీఓసీడబ్ల్యూఏసీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, ఏపీ అధికారులు**

**విజయవాడ, మే 15 (జనస్వరం) :** భవన నిర్మాణాల్లో నాణ్యత కోసం నిపుణులైన శిక్షణ పొందిన కార్మికులు అత్యంత అవసరమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ మాదాపూర్‌లో ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (NAC)ని ఏపీ బిల్డింగ్ అండ్ ఇతర కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ (ఏబీఓసీడబ్ల్యూఏసీ) చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, ఏపీ న్యాక్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ కార్యాలయం ప్రకటన విడుదల చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలో భాగంగా అమరావతిలో NAC ఏర్పాటు త్వరలోనే కార్యరూపం దాల్చనుందని వెల్లడించారు. ఇప్పటికే అమరావతిలో రూ.60 వేల కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, ఇందుకోసం అనేకమంది సివిల్ ఇంజినీర్లు, ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు అవసరమవుతారని తెలిపారు. NAC శిక్షణతో నైపుణ్యం కలిగిన కార్మికులు ఉంటే అద్భుతమైన రాజధాని నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన, పదవ తరగతి లేదా ఇంటర్ వరకు మాత్రమే చదివిన యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు NAC కీలకంగా మారుతుందని అన్నారు. అమరావతిలో NAC ఏర్పాటవుతుండగా, ఆ వరకు తెలంగాణ NAC నుంచి సహకారం అందించాలని అధికారులు కోరారు. ఈ సందర్భనలో తెలంగాణ NAC ట్రైనింగ్ డైరెక్టర్ శాంతిశ్రీ, సీటిటీఐ ఎమ్. రాజిరెడ్డి, ఏపీ న్యాక్ రీజనల్ డైరెక్టర్ పి. మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ ఎన్. రాజు, ట్రైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎమ్.డి. అన్వర్ బిన్ మహ్మద్ పాల్గొన్నారు. NACలో ప్రస్తుతం ఇంజినీరింగ్ విద్యార్థులు, నిరుద్యోగ యువత, భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారుల నుంచి ఎంపీకి వివరించారు. 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో NAC ఏర్పాటు అయిందనీ, ఇప్పుడు ఈ సంస్థ దేశంలోనే నంబర్ వన్ ఇన్‌స్టిట్యూట్‌గా ఎదగడం గర్వకారణమన్నారు. NAC లో శిక్షణ పొందిన యువత దేశ-విదేశాల్లో అవకాశాలు పొందుతున్నారని ఎంపీ కేశినేని వివరించారు.



# దివ్యాంగులకు మందుల, ఐఎంఏ ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ

**నంద్యాల, మే 15 (జనస్వరం) :** గురువారం రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఎమ్.డి. ఫరూక్ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, సంఘం కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నంద్యాల శాఖ సౌజన్యంతో దివ్యాంగులకు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్య అధ్యక్షత వహించగా, సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఐఎంఏ కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 మంది దివ్యాంగులకు రూ.15,000 విలువైన నెలవారీ మందులను అందజేశారు. ఐఎంఏ మరియు జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్తంగా గత 15 ఏళ్లుగా అందజేస్తున్న ఉచిత ఓపీ హెల్త్ కార్డులను మంత్రి ఫరూక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 10 మంది దివ్యాంగులకు కొత్తగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రి ఫరూక్ గత 40 సంవత్సరాలుగా పురపాలక, ఆరోగ్య, విద్య, చక్కెర శాఖల మంత్రిగా, అలాగే ఏపీ శాసనమండలి చైర్మన్‌గా నంద్యాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, ప్రభుత్వ కళాశాలకు నూతన భవనాలు, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పడకల సంఖ్య పెంపు, ఆసుపత్రికి నూతన భవనాల నిర్మాణం, ఎన్టీఆర్ టౌన్ హాల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఆయన సాధించారని తెలిపారు. నంద్యాల అభివృద్ధిలో ఆయన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మంత్రి ఫరూక్ భవిష్యత్తులో మంచి ఆరోగ్యంతో సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఐఎంఏ, కళారాధన, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న & వీధి



వ్యాపారుల సంక్షేమ సంఘం, లయన్స్ క్లబ్, క్రీడా సంఘాల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, కార్యవర్గ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జన స్వరం www.janaswaram.com తెలంగాణ

## నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పరిశీలించిన సిఎస్

**కొడంగల్, మే 15 (జనస్వరం) :** కొడంగల్ మున్సిపాలిటీలో నిర్మిస్తున్న 220 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పరిశీలించారు. ప్రజలకు నిరంతరం నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా, నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఈనెల 21 నుంచి ఉచిత వేసవి శిక్షణ తరగతులు

**- వెబ్ సైట్ డిజైన్, టాలీ విత్ జీఎస్టీ లాంగ్వేజ్ ప్రోగ్రామ్స్‌కు ఉచిత శిక్షణ**

**నంద్యాల, మే 15 (జనస్వరం) :** వేసవికాలంలో విద్యార్థులకు ఆధునిక శిక్షణ అందించేందుకు నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21వ తేదీ నుంచి వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఏ.ఎస్. ప్రగతి రెడ్డి, ప్రిన్సిపాల్ కేబీవీ సుబ్బయ్యలతో కలిసి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ తరగతుల్లో డీటిపి ట్రైనింగ్, సి లాంగ్వేజ్ ప్రోగ్రామింగ్, ట్యాలీ విత్ జీఎస్టీ, వెబ్ డిజైన్ వంటి ఉపయుక్తమైన కోర్సులు నిర్వహించనున్నామని తెలిపారు. నంద్యా పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. ఆధునిక టెక్నాలజీ ప్రావీణ్యం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. డీటిపి కోర్సుకు వెంకట్రావు, వెబ్ డిజైన్‌కు దివ్యలత, ట్యాలీ విత్ జీఎస్టీకి ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, సి లాంగ్వేజ్‌కు మాధవరెడ్డి, పుట్టగొడుగుల పెంపకానికి మురళీమోహన్, యోగ మరియు కూచిపూడి నాట్యానికి లలితా సరస్వతి, కమ్యూనికేటివ్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్‌కు హిమబిందుల ఆధ్వర్యంలో ఉచిత




శిక్షణ అందించనున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని చైర్మన్ రామకృష్ణారెడ్డి సూచించారు.

## జోనల్ కమిషనర్‌ను కలిసిన వెంకటేష్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి, మే 15 (జనస్వరం) :** జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భోర్కాడే హేమంత్‌ను వారి జోనల్ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల గురించి జోనల్ కమిషనర్‌కు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా భోర్కాడే హేమంత్ స్పందిస్తూ, సమస్యలపై వేగంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సౌలభ్యం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రామకృష్ణకు వైకాపాతో సంబంధం లేదు : పెదబరడ సర్పంచ్ గోపాల్

**చింతపల్లి, మే 15 (జనస్వరం) :** లోతుగడ్డ జంక్షన్‌లో బుధవారం నిర్వహించిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో రామకృష్ణ జనసేన పార్టీలో చేరినట్లు ప్రకటించుకోవడాన్ని పెదబరడ గ్రామ సర్పంచ్ సమిడి గోపాల్ తీవ్రంగా తప్పుబట్టారు. జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌ఛార్జి వంపూరు గంగులయ్య సమక్షంలో రామకృష్ణ పార్టీలో చేరినట్లు ప్రకటించడం సరైన పద్ధతి కాదని, ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి కాదని స్పష్టం చేశారు. రామకృష్ణను వైకాపా కార్యకర్తగా చిత్రీకరించి, ఆయనతోపాటు వందమంది వైకాపా కార్యకర్తలు జనసేనలోకి చేరినట్లు ప్రచారం పూర్తిగా నిరాధారమైనదనీ. ఇటువంటి తప్పుడు ప్రచారం ద్వారా ప్రజలను గందరగోళానికి గురిచేయడం సరికాదన్నారు. రామకృష్ణకు వైకాపాతో ఎటువంటి అనుబంధం లేదని, వ్యక్తిగత నిర్ణయాలతో రాజకీయ ఫలితాలకు అన్వయించడం తగదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుందని ఆయన తేల్చిచెప్పారు. దుష్ప్రచారంతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి మలినం అన్నారు. జనసేన నేతలు ముందుచూపుతో వ్యవహరించి ఇలాంటి దుష్ప్రచారానికి పాల్పడకుండా ఉండాలని ఆయన సూచించారు. రాజకీయాల్లో నైతిక విలువలు కోల్పోకుండా ఆచరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు.



# కోకో రైతులు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా ఒక స్టాండర్డ్ కమిటీని నియమించాలి

## - దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**దెందులూరు, మే 15 ( జనస్వరం) :** ఒక్కొక్క కంపెనీ ఒక్కొక్క ధరకు కోకో గింజలను కొంటూ రైతులను మోసం చేయడం తగదని, కోకో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా ఒక స్టాండర్డ్ కమిటీని నియమించాల్సిన అవసరం ఉందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలియజేశారు. దెందులూరు మండలం సోమవరపాడు గ్రామంలో జరుగుతున్న కోకో రైతుల నిరసన దీక్ష శిబిరంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని తమ సంఘీభావాన్ని రైతులకు తెలియజేశారు. కోకో రైతులకు కూటమి ప్రభుత్వం తరఫున అన్ని విధాల అండగా ఉంటామని రైతులకు భరోసా ఇచ్చారు. కోకో రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధరలను అందించాలని ఒక్కొక్క కంపెనీ ఒక్కొక్క ధరకు కోకో గింజలను కొంటూ రైతులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు కూడా ఈ దీక్ష శిబిరంలో ఒక సాటి కోకో రైతుగా పాల్గొని నిరసన తెలుపడం ఎంతో అభినందనీయమని వారి ఆధ్వర్యంలో కంపెనీలు కూడా శాశ్వత పరిష్కార దిశకు చర్యలు చేపట్టేలనీ అన్నారు. కంపెనీలు రైతులకు సహకరించేలాగా వారి చర్యలు ఉండాలి అని, కొనుగోలు ధరల విషయాల్లో వ్యత్యాసాలు ప్రదర్శించి రైతలను ఇబ్బంది పెట్టే విధంగా కంపెనీలు చర్యలు చేయకూడదు అని ఎమ్మెల్యే ప్రభాకర్ కంపెనీల ప్రతినిధులకు సూచించారు.



## యోగా శిక్షణ ద్వారా విద్యార్థులలో మానసిక దృఢత్వం పెరుగుతుంది

**పెదపాడు, మే 15 (జనస్వరం) :** యోగా శిక్షణ ద్వారా విద్యార్థుల్లో మానసిక దృఢత్వం పెరుగుతుందని పెదపాడు గ్రంథాలయ పాలకుడు దుగ్గిపోగు జాన్ బాబు పేర్కొన్నారు. పెదపాడు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం విద్యార్థులు,



విద్యార్థినులకు రిసోర్స్ పర్సన్, యోగా టీచర్ శ్రీమతి దత్తి రేణుక ఎల్లమ్మ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అపర భగీరథుడు, గోదావరి జలాల ప్రదాతగా పేరుగాంచిన "సర్ ఆర్థర్ కాటన్" జయంతిని పురస్కరించుకొని, ఆయన జీవిత చరిత్రను విపులంగా వివరించారు. సర్ ఆర్థర్ కాటన్ 15-05-1803న ఇంగ్లాండ్‌లో జన్మించారు. ఇరిగేషన్ ఇంజనీర్‌గా పనిచేస్తూ, సముద్రంలో వృథాగా పోతున్న జలాలను ప్రయోజనపరచేందుకు సాంకేతిక పరిజ్ఞానం లేని ఆ రోజుల్లో స్థానిక శ్రామికులతో కలిసి గోదావరి నదిపై ధవలేశ్వరం వద్ద ఆనకట్టను నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు కృషి చేశారు. కరువుతో అల్లాడుతున్న ఉభయగోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన ఘనత సర్ ఆర్థర్ కాటన్‌కి దక్కిందని ఆమె పేర్కొన్నారు. తర్వాత శ్రీముకుంద రామారావు రచించిన "దేశ దేశాల కప్పల కథలు" అనే పుస్తకం నుంచి "ఎలుక, కప్ప, డేగ" అనే కథను విద్యార్థులతో చదివించడం, పుస్తక పఠనం చేయించడం జరిగింది. అనంతరం యోగా గురువు విద్యార్థులకు యోగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులకు స్నాక్స్ కూడా పంపిణీ చేశారు.

# ఘనంగా పల్లేటి మరియు పొలిమెట్ల వారి నూతన వస్త్రాలంకరణ వేడుక

**పెదపాడు, మే 15 (జనస్వరం) :** ఆరోగ్యకరమైన సమాజానికి బలమైన కుటుంబ వ్యవస్థే పునాది అని, కుటుంబ వ్యవస్థ చాలా పవిత్రమైనదని పేర్కొన్నారు అంతర్జాతీయ గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ ఎం.ఎల్.కె. రెడ్డి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె చింతమనేని నవ్యశ్రీ, పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థను రీత్యా నిలుపుకోవడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గురువారం పెదపాడు మండలం పునుకొల్లు గ్రామంలో, సీనియర్ పాత్రికేయులు మరియు ది పెదపాడు పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ పొలిమెట్ల బాబురావు మనవడు–మనమరాలు, ఆయన తనయుడు పొలిమెట్ల క్రాంతి భూషణం-శ్రావణి దంపతుల మేనల్లుడు పల్లేటి కార్తికేయన్ (బన్ను), మేనకోడలు పల్లేటి స్నిగ్ధలకు నూతన వస్త్ర బహూకరణ వేడుక నిర్వహించారు. అదేవిధంగా, పొలిమెట్ల బాబురావు షష్టిపూర్తి వేడుకలు కూడా ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు పునుకొల్లు గ్రామంలోని నెక్సస్ దీపక్ ఆక్వా ఫీడ్స్ వారి నిర్మించిన కృపా వేదిక వద్ద దైవజనులు, పాస్టర్లు, సంఘస్తులు, బంధువులు, పలువురు ప్రముఖుల సమక్షంలో వైభవంగా జరగాయి. ఈ సందర్భంగా పలువురు బంధువులు, ప్రముఖులు—పల్లేటి చినబాబు-శ్రీమతి కమల కుమారి దంపతులు, చిన్నాన్న చిన్నమ్మ బేతపూడి నవీన్-శ్రీమతి కవిత, తాతయ్య-అమ్మమ్మ పోలిమెట్ల బాబురావు-శ్రీమతి మరియమ్మ—ఈ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.



# లేబర్ కార్డ్ ఉన్న వాళ్లకు ఆరోగ్య పరీక్షలు

**భైంసా, మే 15 (జనస్వరం) :** దేగాం గ్రామంలో లేబర్ కార్డ్ ఉన్న వారికి సీఏస్సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు అందించబడుతున్నాయి. నిర్మల్ జిల్లా క్యాంప్ కోఆర్డినేటర్ అశ్వన్ రషీద్, ల్యాబ్ టెక్నీషియన్ ముద్దేక్ హైమాద్ నేతృత్వంలో ఇంటింటికీ తిరుగుతూ రక్త నమూనాలు సేకరించి, మొత్తం 16 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సేకరించిన రక్త నమూనాలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. రిపోర్ట్‌లు వారం రోజుల్లో రానున్నాయని చెప్పారు. రిపోర్ట్‌లో వ్యాధుల నిర్ధారణ జరిగితే, ఆయా బాధితులను సీఏస్సీ హెల్త్ కేర్ సిబ్బంది స్వయంగా జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యుల ద్వారా చికిత్స అందిస్తారని వెల్లడించారు. వ్యాధి పూర్తిగా తగ్గే వరకు బాధ్యత తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్మికులు ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తుండటంతో ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని, వారికి మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి సీఏస్సీ హెల్త్ కేర్ ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.






## తెలుగుదేశం పార్టీ కోవూరు మండల అధ్యక్షులు నియామకం

**కోవూరు, మే 15 (జనస్వరం) :** కోవూరు నియోజకవర్గానికి చెందిన మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులను నియమిస్తూ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గురువారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – "తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో, మంత్రి శ్రీ నారా లోకేష్ గారి యువ నాయకత్వంలో, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారి ప్రోత్సాహంతో, నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీ అబ్దుల్ అజీజ్ గారి మార్గదర్శకత్వంలో కోవూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండల అధ్యక్షులను నియమించాము," అని పేర్కొన్నారు. ఈ మేరకు నియమితులైనవారు: కోవూరు మండలం – కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చి అర్బన్ – గుత్తా శ్రీనివాసులు, బుచ్చి రూరల్ – బెజవాడ జగదీష్, బుచ్చి మండల గౌరవ అధ్యక్షుడు – టంగుటూరి మల్లారెడ్డి, కొడవలూరు మండలం – నాపా వెంకటేశ్వర్లు నాయుడు, విడవలూరు మండలం – యో. టూరు శ్రీహరి రెడ్డి, ఇందుకూరుపేట మండలం – యే. కొల్లు పవన్ రెడ్డి. మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, వారు తమ శక్తి వంచన లేకుండా కార్యకర్తలతో కలిసికట్టుగా పనిచేసి ప్రజాసేవ చేయాలని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వరకు చేరవేసేలా కృషి చేయాలని కోరారు. అలాగే ఇప్పటివరకు బాధ్యతలు నిర్వర్తించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పాత, కొత్త నాయకులంతా సమన్వయంతో పనిచేసి పార్టీ ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు.



## బోరిగాం గ్రామ ప్రజలు అందరూ కలసి ఉండాలి

**ముధోల్, మే 15 (జన స్వరం) :** బోరిగాం గ్రామంలో ఈ నెల 12న రెండు వర్గాల మధ్య రాళ్లతో దాడి జరగడం తెలిసిందే. ఈ సంఘటనపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్, ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ చాలా దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి సందర్భాల్లో శాంతియుతంగా కూర్చొని మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు వర్గాల ప్రజలు కలసి మాట్లాడదలిస్తే తాను రావడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కొంతమంది వ్యక్తుల వల్లే ఈ గొడవలకు దారి తలుపుతోందని పేర్కొంటూ, ప్రభుత్వం అధికారుల ద్వారా ఇరు వర్గాల మధ్య సమన్వయం సాధించాలని సూచించారు. ''కలిసి ఉంటే కలదు సుఖం'' అన్న మాటను గుర్తు చేస్తూ, ఇప్పటి వరకు అందరం కలిసి మెలసి ఉన్నామని, ఇటువంటి సంఘటనలు జరగడం బాధాకరమని వ్యాఖ్యానించారు.



## ఎమ్మెల్యే సుజనా చౌదరికి పలువురు పరామర్శ

**హైదరాబాద్, మే 15 (జనస్వరం) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఇటీవల గాయపడిన నేపథ్యంలో ఆయనను గురువారం జనసేన పార్టీ 47వ డివిజన్ అధ్యక్షులు వేంపలి గౌరీ శంకర్ పరామర్శించారు. ఆయనతో పాటు సినీ ప్రముఖులు డాక్టర్ ఎం.ఎస్. చౌదరి, దర్శకుడు పి. సుబ్రహ్మణ్యం (సుబ్బు) కూడా ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గాయానికి సంబంధించిన శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న సుజనా చౌదరికి త్వరగా కోలుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆరోగ్య పునరుద్ధానానికి ఆకాంక్షలు వ్యక్తం చేసిన వారు, ఆయన సేవలు మరిన్ని రోజులు ప్రజలకు అందాలని ఆశించారు.



## కొత్తూరు ఐకెపి కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన సివిల్ సప్లై కమిషనర్

**బొంరాస్ పేట, మే 15 (జనస్వరం) :** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహన్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌తో కలిసి గురువారం కొత్తూరు గ్రామాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రైతుల నుంచి వచ్చే వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, తక్షణమే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిఆర్డిఓ పిడి శ్రీనివాస్‌తో పాటు జిల్లా మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత

**ఏలూరు,మే, 15 (జనస్వరం) :** అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. గురువారం ఏలూరు జ్యూట్ మిల్ జంక్షన్ సమీపంలో కృష్ణా-ఏలూరు కాలువపై రూ.5 కోట్ల తో నిర్మించనున్న నాలుగు వరుసల వంతెన నిర్మాణానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా విస్మరించిందన్నారు. కృష్ణా-ఏలూరు కాలువపై వంతెన నిర్మాణానికి గతంలోనే నిధులు మంజూరైనప్పటికి ఆ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంవల్ల పనులు ఐదేళ్లు వెనక్కివెళ్లాయన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన వంతెన నిర్మాణం భవిష్యత్ లో ఏలూరు నగర అభివృద్ధికి, ట్రాఫిక్ నియంత్రణకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ వంతెన నిర్మాణాన్ని ఏడాది కాలం లో పూర్తి చేయాలని గడువు ఉన్నప్పటికీ నాణ్యతతో 9 మాసాల కాలంలో పూర్తిచేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కొరత ఉన్నప్పటికి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని ఇప్పటికే 50 శాతం పూర్తయిందన్నారు. కోట్లాది రూపాయలతో దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేశామని, సీసీ రోడ్లు, డ్రైయినేజీలు నిర్మించామన్నారు. దీపం-2 పథకం, అన్నాక్యాంటీన్ లు కార్యక్రమాలతో పాటు నాలుగు వేల రూపాయలకు పింఛన్ లు పెంపుచేసి ప్రతినెలా ఒకటవ తేదినే 95 శాతం అందిస్తున్నామన్నారు. ఇటీవల మత్స్యకారులు భరోసా కింద రూ.20 వేలు ప్రతి కుటుంబానికి అందించామన్నారు. ఇటీవల కాలంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు గండి పడిన సమయంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సమయస్ఫూర్తి, సమర్ధతత, వారు యుద్ధ ప్రాతిపదికపై తీసుకొన్న చర్యలు మూలంగా ఏలూరు నగర ప్రజలు త్రాగునీటి ఎద్దడికి గురికాకుండా చేశాయన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ శాశ్వత పటిష్ట చర్యలకు రూ. 5 కోట్ల కు ప్రతిపాదనలు పెట్టామని రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో ఈ రోజు వంతెన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం చేసుకున్నామని ఇది శుభ పరిణామం అన్నారు. ఈ వంతెన నిర్మాణాన్ని సకాలంలో పూర్తిచేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏలూరు



నగర అభివృద్ధికి పలు చర్యలు ఇప్పటికే తీసుకున్నామన్నారు. నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానీ, ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారథి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, ఏలూరు ఆర్డిఓ యం. అచ్యుత అంబరీష్,ఆర్ అండ్ బి ఎస్ఈ ఇ. భరత్ రత్నం, ఈఈ వై.వి. కిషోర్ బాబు, డిఇ గోవింద మోహన్, తహశీల్దార్ జి.వి. శేషగిరి, స్థానిక పలువురు కార్పోరేటర్లు, స్థానిక నాయకులు ఆర్.ఎన్. ఆర్. నాగేశ్వరరావు, దాకారపు రాజేశ్వరరావు, బోద్దాని శ్రీనివాస్, గూడవల్లి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# వేపులపాడులో బీటీ రోడ్‌కు శంకుస్థాపన

**- 27 కోట్లు – పంచాయతీరాజ్, 30 కోట్లు – ఆర్ అండ్ బి శాఖలతో అభివృద్ధి పనులు**

**- పోలవరం నియోజకవర్గాన్ని సుందరీకరణ చేయడమే లక్ష్యం**

**- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**బుట్టాయిగూడెం, మే 15 (జనస్వరం) :** బుట్టాయిగూడెం మండలం వేపులపాడు గ్రామంలో బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మనకు రవికుమార్ పాల్గొని రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, కొబ్బరికాయ కొట్టి జెసిబి ద్వారా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజలతో ముచ్చటించి వారి నుంచి పలు సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రజల న్యాయమైన అవసరాలను గుర్తించి తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.27 కోట్లు, రోడ్లు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) ద్వారా రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి పల్లెలో సిసి రోడ్లు, తాగునీటి సమస్యలపై శ్రమించి, అభివృద్ధిని అందించామన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఎన్డీఏ ప్రభుత్వం పింఛన్ విధానాన్ని మరింత మెరుగ్గా అమలు చేస్తోందని, సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబాన్ని చేరుకున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక గౌరవముందన్న ఎమ్మెల్యే, వచ్చే సంవత్సరం లోపల అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పక్కా గృహాలు పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. పేదల కోసం



ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్ని వర్గాలకు ఆర్థిక సహాయాన్ని ఎన్డీఏ ప్రభుత్వం అందించేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, వేపులపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చోడెం వీరస్వామి, నాయకులు జిఎస్ఎన్ నాయుడు, సరిపెల్లి సత్యనారాయణ రాజు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కాటన్ దొర జలహితుడు : డాక్టర్ తులసిరెడ్డి

**పులివెందుల మే 15 (జనస్వరం) :** స్వర్గీయ సర్ ఆర్థర్ కాటన్ దొర జల హితుడు, జన హితుడు అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కీర్తించారు. గురువారం వేంపల్లి లో కాటన్ దొర 222 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కాటన్ దొర ఆంగ్లేయుడైనప్పటికీ సమాజ సేవ పరమావధిగా భావించి భారతీయుల, ప్రత్యేకించి ఆంధ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. 1847-1852 మధ్య కాలంలో గోదావరి నది మీద ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి క్షామ పీడిత ప్రాంతమైన గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసి దుఃఖ దాయిని అయిన గోదావరి నదిని సుఖ దాయినిగా చేశారన్నారు. కృష్ణా నదిపై విజయవాడ వద్ద ఆనకట్ట నిర్మాణం,కావేరి నదిపై ఆనకట్ట నిర్మాణం కాటన్ దొర కృషివల్లనే 1863-1870 మధ్య కాలంలో కర్నూల్ - కడప కాలువను నిర్మించి కర్నూల్,కడప జిల్లాలలో కొంత ప్రాంతానికి సాగు నీరు, త్రాగు నీరు అందించడమే కాక తుంగ భద్ర,పెన్నా నదుల అనుసంధానం తో నదుల అనుసంధానం కు శ్రీకారం చుట్టారు. కాటన్ దొర స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగునీటి రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చాయన్నారు. మొత్తం బడ్జెట్ లో 15 నుంచి 17 శాతం సాగునీటి రంగానికే కేటాయించి ఖర్చు చేసేవి శ్రీశైలం, సాగర్, ప్రకాశం బ్యారేజ్, ధవళేశ్వరం బ్యారేజ్ లను నిర్మించి ఆంధ్ర ప్రదేశ్ ను కాంగ్రెస్ పార్టీ అన్నపూర్ణగా మార్చిందన్నారు. జల యజ్ఞం క్రింద పలు ప్రాజెక్టులలో సింహ భాగం పూర్తి చేసింది కాంగ్రెస్ అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలని అభివర్ణించారు. తెలుగు దేశం, వైకాపా ప్రభుత్వాలు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్



రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, రమణ, వినయ్, బద్రి, వేమయ్య, వేమా రాజా, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ ఆర్థర్ కాటన్ జయంతి ఉత్సవాలు

**పాలకొల్లు, మే 15 (జనస్వరం) :** పాలకొల్లులో సర్ ఆర్థర్ కాటన్ జయంతి మహోత్సవాలు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి రామానాయుడు, కాటన్ దొర విగ్రహానికి రైతులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ, "ఆనాడు ఆంగ్లేయుడైన ఆర్థర్ కాటన్ ముందుచూపుతో ధవలేశ్వరం ఆనకట్టతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో కాలువల నిర్మాణానికి కృషి చేసిన మహానుభావుడు" అని కొనియాడారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టుతో పాటు అనేక ప్రాజెక్టులు, ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసమైపోవడంతో కాటన్ దొర ఆత్మ సైతం క్షోభిస్తుందన్నారు.

చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులు, కాలువల పనులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో కరువు లేకుండా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా శ్రమిస్తున్నారని వివరించారు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, ఉత్తరాంధ్రకు మరియు రాయలసీమకు సాగు, త్రాగునీరు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పంటకాలువలు, మురుగు డ్రైన్ల మెయింటెనెన్స్ పనులకు రూ.344 కోట్లను చంద్రబాబు కేటాయించారని చెప్పారు. త్వరలో "తల్లికి వందనం", "అన్నదాత సుఖీభవ" పథకాలను అమలు చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిచ్చెట్టి బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు జేవి ధనాని, సూర్యప్రకాశ్, కోడి విజయభాస్కర్, పాముల రజిని, దేవరపు దొరబాబు, పెన్మెత్స రామ భద్రరాజు, దేవళ్ళ ప్రసాద్, కుక్కల సత్యనారాయణ, బొప్పన హరికిషోర్, జనసేన నాయకులు శిడగం సూరి, పినిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సర్వజన వైద్యాశాలను వెంటనే ప్రారంభించాలి - డాక్టర్ ఎన్ తులసి రెడ్డి

**పులివెందుల మే 15 (జనస్వరం :** పులివెందుల ప్రభుత్వ సర్వజన వైద్యాశాలను వెంటనే ప్రారంభించాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పులివెందుల మండలాద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రూ. 670 కోట్లు ఖర్చు చేసి పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల ను సర్వాంగ సుందరంగా నిర్మించారన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి నేషనల్ మెడికల్ కమీషన్ 16-8-2024 న 50 యం బి బి ఎస్ సీట్లు మంజూరు చేసింది.మౌలిక సదుపాయాలు లేవని, సిబ్బంది కొరత వుందనీ సాకులు చూపి మంజూరు చేసిన మెడికల్ సీట్లను వద్దని చంద్ర బాబు ప్రభుత్వం 10-9-24 న నేషనల్ మెడికల్ కమీషన్ కు లేఖ వ్రాసింది. ఇది దురదృష్టకరం.కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. అన్ని రాష్ట్రాలు అడిగి మెడికల్ సీట్లు తెచ్చుకుంటూ వుంటే చంద్ర బాబు ప్రభుత్వం మంజూరైన సీట్లు వద్ధనడం విడ్డూరమన్నారు. చంద్ర బాబు ప్రభుత్వం అసమర్థత కారణంగా ఆంధ్ర ప్రదేశ్ 2024-25 లో 700 సీట్లను,2025-26 లో మరో 700 ఎంబీబీఎస్. సీట్లను కోల్పోయింది.. పులివెందుల, ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పెనుకొండ,



పాలకొల్లు ప్రభుత్వ వైద్య కళాశాలల ను ప్రైవేట్ పరం చేయాలని , కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయమన్నారు. దీనివలన ప్రతిభా వంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారని తెలిపారు. ప్రతిభకు పాడె కట్టడమే అన్నారు. ఈ చర్య ఎన్ టి ఆర్ ఆశయాలకు విరుద్ధమన్నారు. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దని ,పులివెందుల మెడికల్ కళాశాలను ప్రభుత్వ రంగం లోనే నడపాలని, ఈ విద్యా సంవత్సరంలోనే కళాశాలను ప్రారంభించాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, శంకర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, దీక్షిత్, ఓబులేసు యాదవ్, నూర్ బాషా, నాగరాజు, వెంగళ్ రెడ్డి, సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, రామాంజ నేయ రెడ్డి, మహబూబ్ బాషా, బద్రి, నాగ రాజు, రమణ, వినయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో పంటల ప్రణాళిక

**పులివెందుల మే 15 (జనస్వరం) :** సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో పులివెందుల రైతు ఉత్పత్తిదారుల సంఘం పరిధిలోని ఆర్.తుమ్మలపల్లి గ్రామంలో రైతుల భాగస్వామ్యంతో గురువారం భాగస్వామ్య గ్రామీణ గుణాత్మక విశ్లేషణ అనే సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నాచరల్ ఫార్మింగ్ కోఆర్డినేటర్ శివార్జున రెడ్డి హాజరయ్యి రైతులతో గ్రామ పటం లో పంటలు సాగు చేసే భూముల రకాలు,పంటల రకాలను,పంటల విస్తీర్ణం ను,గ్రామంలో ఉన్న బోరుబావులు,కాలువలు,ఉమ్మడి వనరులను గుర్తించడం జరిగింది.గ్రామంలో ఉన్న నేలల రకాలను బట్టి పంటల చక్రం వేసి నెల వారిగా నమోదు అయిన వర్షపాతాని గుర్తించి,ఖరీఫ్,రబీ లో పంటలు సాగు చేసే కాలాన్ని,హార్వెస్ట్ చేసే కాలాన్ని గుర్తించడం జరిగింది.పంటలు సాగుకు ముందుగా నవధాన్యాలు వేసి 45 రోజుల తరువాత కలియ దున్నడం వలన భూమికి 12 టన్నుల సేంద్రీయ ఎరువు అందుతుంది.పంటల యాజమాన్య పద్ధతుల్లో ఉపయోగించే రసాయనిక ఎరువులు,పురుగు మందులు తగ్గించి సేంద్రీయ, జీవన ఎరువులు ఉపయోగించాలని తెలియజేయడం జరిగింది. పండ్ల మొక్కలు కావలసిన రైతులకు సుస్థిర వ్యవసాయ కేంద్రం ద్వారా పండ్ల మొక్కలు ఉచితంగా ఇచ్చి 5 లేయర్ మోడల్ వేయించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. రైతులకు కావలసిన విత్తనాలు, బయో ప్రొడక్ట్స్ గురించి కిసాన్ మిత్ర హెల్ప్ లైన్ 8500983300 కు కాల్ చేయమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ అంకిరెడ్డి,సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, రైతులు హాజరుకావడం జరిగింది.



Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690,
REGD NO :APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.

# సత్ప్రవర్తనతోనే మంచి భవిష్యత్తు సాధ్యం గోష్టి నిర్వాహకురాలు హేమలత

**కైకలూరు, మే 15 (జన స్వరం) :** నేటి సమాజంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని, ఓ పక్క శాస్త్ర, సాంకేతికరంగాలు ఎంతో అభివృద్ధి సాధిస్తుంటే.. సంస్కృతి, సంప్రదాయాలపట్ల నేటితరం పిల్లలకు రోజురోజుకు అవగాహన తగ్గిపోతోందని, ఈ క్రమంలోనే 'వికాస తరగింణి ప్రజ్ఞా' ద్వారా వాటిని పిల్లలకు వివరించి వారిని మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తున్నామని, సత్ప్రవర్తనతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని, చిన్నారులంతా మంచి నడవడికను అలవర్చుకోవాలని శ్రీమన్నారాయణ గోష్టి నిర్వాహకురాలు సిహెచ్. హేమలత హితవు పలికారు. విద్యార్థులకు వేసవి సెలవుల నేపథ్యంలో కైకలూరు పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి (మీసాల వెంకన్న) ఆలయంలో 7 నుంచి 15 సంవత్సరాల చిన్నారులకు ఈ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 నుండి 11 గంటల వరకు కల్చర్, ట్రెడిషన్, భజనలు, కీర్తనలు, శ్లోకములు, ప్రార్థనలు, ఆటలు, చిత్రలేఖనం, నైతిక విలువలు, యోగా తదితరాలపై చిన్నారులకు శిక్షణ ఇచ్చినట్టు నిర్వాహకురాలు హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీమన్నారాయుడి దివ్య ఆశీస్సులు చిన్నారులందరికీ ఉండాని ఆకాంక్షించారు. చిన్నారులంతా మన సంస్కృతి.. సంప్రదాయాలకు అనుగుణంగా మంచి నడవడికను అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. గురువారంతో వేసవి తరగతులు ముగించినట్టు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులు, 'వికాస తరగింణి ప్రజ్ఞా' సర్టిఫికెట్లు ప్రదానం



చేశారు. అలాగే, ప్రతి రోజూ వేసవి తరగతులకు హాజరైన చిన్నారులకు స్నాక్స్, చెరకురసం వంటివి పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, మారగాని శ్యామల, సత్యవతి, గూడూరి భవానీ, చైతన్య రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆటలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరం

**దెందులూరు, మే 15 ( జనస్వరం) :** నిత్యజీవితంలో ఆటలు ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరం అని, జీవితంలో ఆటల వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, నిజాయితీ, నిబద్ధత, ఆత్మవిశ్వాసం అలవడుతాయని గ్రంథపాలకులు గురిందపల్లి రాంబాబు అన్నారు. ఉచిత వేసవిజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థిని, విద్యార్థులకు చదరంగం, ఖో ఖో, క్యారం బోర్డ్స్ వంటి ఆటలు విద్యార్థులచే ఆడించారు. తదుపరి నీతి కథలు బోధించడం, రాయించడం, ఎందరో మహానుభావుల జీవిత చరిత్ర యొక్క సారాంశాన్ని విద్యార్థులకు తెలియపరిచారు. విద్యార్థులు ఒత్తిడిలో ఉన్నప్పుడు ఆ ఒత్తిడిని ఎలా తట్టుకొని నిలబడాలో వాళ్లకు నేర్పించారు. తదుపరి విద్యార్థులకు స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమం గ్రంథ పాలకులు గురిందపల్లి రాంబాబు ఆధ్వర్యంలో జరిగాయి.





# రూ.5 కోట్లతో నిర్మించనున్న కృష్ణా-ఏలూరు కాలువపై వంతెన నిర్మాణానికి శంఖుస్థాపన

**ఏలూరు, మే, 15 (జన స్వరం) :** అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. గురువారం ఏలూరు జ్యూట్ మిల్ జంక్షన్ సమీపంలో కృష్ణా-ఏలూరు కాలువపై రూ.5 కోట్ల తో నిర్మించనున్న నాలుగు వరుసల వంతెన నిర్మాణానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ నూర్జాహాన్ పెదబాబులతో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా విస్మరించిందన్నారు.కృష్ణా-ఏలూరు కాలువపై వంతెన నిర్మాణానికి గతంలోనే నిధులు మంజూరైనప్పటికి ఆ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంవల్ల పనులు ఐదేళ్లు వెనక్కివెళ్లాయన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన వంతెన నిర్మాణం భవిష్యత్ లో ఏలూరు నగర అభివృద్ధికి, ట్రాఫిక్ నియంత్రణకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ వంతెన నిర్మాణాన్ని ఏడాది కాలం లో పూర్తి చేయాలని గడువు ఉన్నప్పటికీ నాణ్యతతో 9 మాసాల కాలంలో పూర్తిచేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కొరత ఉన్నప్పటికి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని ఇప్పటికే 50 శాతం పూర్తయిందన్నారు. చెప్పారు. కోట్లాది రూపాయలతో దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేశామని, సిసి రోడ్లు, డ్రైయినేజీలు నిర్మించామన్నారు. దీపం-2 పథకం, అన్నాక్యాంటీన్ లు కార్యక్రమాలతో పాటు నాలుగు వేల రూపాయలకు పింఛన్ లు పెంపుచేసి ప్రతినెలా ఒకటవ తేదినే 95 శాతం అందిస్తున్నామన్నారు. ఇటీవల మత్స్యకారులు భరోసా కింద రూ.20 వేలు ప్రతి కుటుంబానికి అందించామన్నారు. ఇటీవల కాలంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు గండి పడిన సమయంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సమయస్ఫూర్తి, సమర్ధతత, వారు యుద్ధ ప్రాతిపదికపై తీసుకొన్న చర్యలు మూలంగా ఏలూరు నగర ప్రజలు త్రాగునీటి ఎద్దడికి గురికాకుండా చేశాయన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ శాశ్వత పటిష్ట చర్యలకు రూ. 5 కోట్ల కు ప్రతిపాదనలు పెట్టామని రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి ) మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో ఈ రోజు వంతెన నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమం చేసుకున్నామని ఇది శుభ పరిణామం అన్నారు. ఈ వంతెన నిర్మాణాన్ని సకాలంలో పూర్తిచేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నగర మేయర్ షేక్ నూర్జాహాన్ పెదబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏలూరు నగర అభివృద్ధికి పలు చర్యలు ఇప్పటికే తీసుకున్నామన్నారు. నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు ముందుకు తీసుకువెళ్తతామన్నారు. కార్యక్రమంలో ఆర్ టి సి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు,వందనాల దుర్గాభవానీ, ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, ఏలూరు ఆర్డిఓ యం. అచ్యుత అంబరీష్,ఆర్ అండ్ బి ఎస్ఈ ఇ. భరత్ రత్నం, ఈఈ వై.వి. కిషోర్ బాబు, డిఇ గోవింద మోహన్, తహశీల్దార్ జి.వి. శేషగిరి, స్థానిక పలువురు కార్పోరేటర్లు, స్థానిక నాయకులు ఆర్.ఎన్. ఆర్. నాగేశ్వరరావు, దాకారపు రాజేశ్వరరావు, బోద్దాని శ్రీనివాస్ ,గూడవల్లి వాసు, తదితరులు పాల్గొన్నారు.



# వధువు వెంకట స్వర్ణలత పరిణయ వేడుకలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**నెల్లూరు, మే 15 (జన స్వరం) :** నెల్లూరు జిల్లాలోని సీతారామపురం మండలం బోడ సిద్దాయి పల్లె గ్రామానికి చెందిన బందుగల రమణయ్య, శ్రీమతి పద్మావతి కనిష్ఠ కుమార్తె లక్ష్మీ సౌభాగ్యవతి వెంకట స్వర్ణలత పరిణయ మహోత్సవంలో గురువారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధువు వెంకట స్వర్ణలతను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆశీర్వదిస్తూ, ఆమె జీవితం సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్య సమృద్ధులతో నిండిపోవాలని ఆకాంక్షించారు. అనంతరం కొద్దిసేపు నేతలతో, బంధుమిత్రులతో పరస్పరంగా మాట్లాడారు. ఈ వివాహ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల శ్రీనివాసులు, మాజీ కన్వీనర్ ముత్తంశెట్టి చెన్నకేశవులు, వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, పొలం గారిపల్లి సర్పంచ్ ముత్తూరు వెంకటసుబ్బయ్య, నేలటూరి జాషువా, జమ్మలమడుగు ఇజ్రాయిల్, పసుపులేటి వికాస్ (విక్కీ), కానాల సిద్దయ్య, కల్లూరి జయరామిరెడ్డి, కాశీ రత్తయ్య, పిడుగు రమేష్, దేవర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండా..! ప్రభుత్వ పెద్దల దృష్టికి బదిలీల సమస్య రెవెన్యూ ఉద్యోగ సంఘాల సమావేశంలో వి.లచ్చిరెడ్డి

**హైదరాబాదు, మే 15 (జనస్వరం) :** రాష్ట్రంలో ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండాగా చేసుకొని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లామని డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. సంప్రదాయబద్ధంగా జరిగే ఎన్నికల బదిలీలను ఇప్పుడు చేసుకోకపోతే.. భవిష్యత్తులో మరెప్పుడూ కూడా కాదన్నారు. ఈ అవకాశాన్ని రెవెన్యూ ఉద్యోగులుగా మనమంతా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘం ఆధ్వర్యంలో వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో రెవెన్యూ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఈరోజు హైదరాబాద్ లో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఐఏఎస్ అధికారులతో ఏర్పాటు చేసిన త్రి సభ్య కమిటీ దృష్టికి బదిలీల అంశాన్ని తీసుకెళ్లామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో మనం ఎదుర్కొంటున్న ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయన్నారు. కానీ, అన్నింటి కంటే అతి కీలకమైనది ఎన్నికల బదిలీలేనన్నారు. బదిలీల అంశాన్నే మనమంతా ఉమ్మడిగా ఏకైక ఎజెండాగా రూపొందించుకోవాలని సూచించారు. మన రెవెన్యూ విభాగం వైపు నుంచి ఏకైక అంశంగా ఎన్నికల బదిలీలు ప్రధానమైన డిమాండ్‌గా కమిటీ ముందు పెట్టి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల బదిలీలు జరిగి సుమారు రెండేళ్లు కావస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగియగానే సాధారణంగానే జరగాల్సిన డీటీ, తహశీల్దార్ల బదిలీలు నేటికి కూడా కాలేదన్నారు.

ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన డిప్యూటీ తహశీల్దార్లు, తహశీల్దార్లను తక్షణమే వారి పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సకాలంలో బదిలీలు జరుగకపోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర వేదనకు గురవుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా పిల్లల చదువులు, అనారోగ్య సమస్యలతో మన రెవెన్యూ కుటుంబ సభ్యుల బాధలు, ఇబ్బందులు అనేకం ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులో మనమంతా రెవెన్యూ కుటుంబంగా ఐక్యతతో ఐఏఎస్ అధికారుల త్రి సభ్య కమిటీ, ప్రభుత్వ పెద్దల దృష్టికి ఎన్నికల బదిలీల అంశాన్నే ఏకైక ఉమ్మడి ఎజెండాగా తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దశల వారీగా ఈ ప్రక్రియను చేపట్టేందుకు సమావేశంలో కార్యాచరణను రూపొందించినట్టుగా చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికలు – యువత పాత్ర

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కొరకు ప్రజల చేత ప్రజలే పరిపాలించుకొనే పద్ధతి. ప్రజలే సమస్తం, సర్వం అనే విధానం ఆచరణలోకి రావాలంటే ఒక నిర్ణీత ప్రక్రియ అమలు చేయడం ద్వారా అంటే ఎన్నికలను నిర్వహించటం ద్వారా ప్రత్యక్షంగా ప్రజాభిప్రాయం వెల్లడి చేయటం ద్వారా ప్రజల కోసం, ప్రజల చేత పరిపాలన జరుగుతుంది ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవటమే ముఖ్య భూమిక. ఎన్నిక అనేదే కీలకం. ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులందరూ కలిసి చట్టసభలు ఏర్పడటం, చట్ట సభల్లో ప్రజా సంక్షేమం కోసం పాలన సౌలభ్యం కోసం చట్టాలు చేయడం, ఆమోదించబడిన చట్టాల అమలు ద్వారా పరిపాలన సాగడంతోనే ఎన్నికల ప్రక్రియకు సార్ధకత, ప్రజాస్వామ్యానికి ఆనవాలుగా నిలుస్తుంది. అన్నీ క్రమ పద్ధతిలో జరిగితే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అభివృద్ధి, భవిష్యత్ కోసం కృషి పక్షపాతం లేకుండా పరిపాలన జరుగుతుందని విశ్వసించవచ్చు.1950 లో మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత అందరికీ ప్రాథమిక హక్కులు, విధులు నిర్ణయించబడి ఎన్నికలు నిర్వహించటం ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులదే పరిపాలన బాధ్యత అని అర్ధమవుతుంది. ఈ ప్రక్రియ గురించి 320వ అధికరణం లో స్పష్టంగా చెప్పబడింది ఎన్నికల నిర్వహణ కొరకు ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థను రూపొందించారు. భారత ఎన్నికల కమిషన్ (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా) నిస్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించుట లో తమ పాత్ర ను పోషించాలి. ఎన్నికలు ఎప్పుడు, ఎలా జరపాలనేది ఎన్నికల కమిషన్ బాధ్యత, ఎన్నికల కమిషన్ సూచనలు పాటిస్తూ సహకారం అందించటం ప్రభుత్వం యొక్క బాధ్యత. మన రాజ్యాంగ నిర్మాతలు ఎంతో దూరదృష్టితో ఆలోచించి రాజకీయ పార్టీల గురించి కానీ, వాటి పాత్ర గురించి కానీ రాజ్యాంగంలో ఎక్కడా ఏ విధమైన ప్రస్తావనా లేదు. ఎన్నికలు ఎలా నిర్వహించాలన్నది క్లిష్టమైన ప్రశ్న. ప్రభుత్వాన్ని నడపాలంటే పార్టీలే నడపగలవనే దృష్టితో పార్టీలు ఎన్నికల ద్వారా రంగంలోకి వచ్చి ప్రభుత్వాన్ని అధీనంలోకి తీసుకునే పరిస్థితులు కూడా ఉన్నాయి.

ఎన్నికలలో రాజకీయ పార్టీలూ, అభ్యర్థులూ ఓటు అడిగే విధానంలో మార్పు రానంతవరకూ ఎన్నికల ద్వారా మన ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమే. ఎన్నికలు సామరస్యంగా జరిగేలా చర్యలు ఎన్నికలలో రాజకీయ పార్టీలూ, అభ్యర్థులూ ఓటు అడిగే విధానంలో మార్పు రానంతవరకూ ఎన్నికల ద్వారా మన ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమే. ఎన్నికలు సామరస్యంగా జరిగేలా చర్యలు ఉండాలి, గెలుపు – ఓటములను సమానంగా స్వీకరించగలిగే స్నితప్రజ్ఞత నాయకుల్లో రావాలి, ఎన్నికల తర్వాత గెలిచినా, ఓడినా ఎన్నికల బరిలోనే వాటిని విడిచిపెట్టి, కలసి పని చేయగలిగే మనస్తత్వం ఉంటేనే ప్రజాస్వామ్య సంస్కృతి కి విలువ. అప్పుడే నిజమైన పాలన, సమిష్టి కృషి వల్ల అభివృద్ధి సాధ్యమవుతుంది. రాజకీయ పార్టీల తరుపున ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల్లో చేసే ప్రచారం, దాని పద్ధతి, ప్రచార సాధనాలు, టెలివిజన్ చానళ్ళు, వారు చేసే చర్చలు ఎన్నికలని కలుషితం అవటానికి ముఖ్య కారణంగా మారుతున్నాయి. ఎన్నికల సంఘం నిర్ణయించిన ఖర్చులు ఎప్పుడో లెక్కలకు అందకుండా పెరిగిపోయాయి. అభ్యర్థుల విషయంలోనే కాక ఎన్నికల్లో ఖర్చు రాను రాను పెరిగిపోయి ఎన్నికలు అంటే సామాన్యులకు అందని ద్రాక్ష లాగా ధనికులకు కల్ప వృక్షం లాగా మారిపోయి ఖర్చు పెరిగిన కొద్ది ఆ డబ్బుకోసం బయటివారిపైన ఆధారపడటం కూడా పెరిగిపోయింది. ఖర్చు పెరిగిపోయి బయటినుంచి వచ్చే డబ్బుపైన ఆధారపడటం పెరుగుతుంది అంటే ప్రజలు గెలిపించినట్లు అవుతుందా? గెలిచాం అని చెప్పుకోవటానికే కానీ ప్రజలకు సేవ చేస్తారా? ప్రజా ప్రతినిధులు ఎలా అవుతారు? ఓటుకి నోటు ఇచ్చి ప్రజాస్వామ్యానికి పునాది లాంటి ఓటు కెంహక్కు కొని ఎన్నికల్లో గెలిచిన వారు వ్యాపారం చేసినట్లే కదా, వ్యాపారి లాభం ,నష్టం చూసుకుంటాడు పెట్టిన ఖర్చుకు రెట్టింపు సంపాదించాలి అనే ధ్యాస తప్ప నోటు తీసుకొని ఓటు వేసిన ప్రజల మీద ఉండదు. నియోజకవర్గంపైన, ప్రజల సంక్షేమంపైన ప్రజాప్రతినిధుల దృష్టి తగ్గింది. దీనివల్ల ఎన్నికల ప్రచార ధోరణే మారిపోయింది. ఒకరినొకరు తిట్టుకుంటూ, శత్రువులలాగా పోరాడుకుంటూ బాధ్యతారహితంగా వ్యవహరించడంతో ఎన్నికలు అనే విధానం పూర్తిగా మారిపోయింది. విలువలు ఆటకెక్కాయి ప్రజాస్వామ్యం కాస్తా ధన స్వామ్యం గా మారిపోయింది. ఓటరూ... నీ గుర్తింపు, నీ ఉనికి, నీ హక్కు, నీ బాధ్యత అయిన ఓటు హక్కును నోటుకు బానిసను చేసావంటే భవిష్యత్తు ఉండదు. ప్రజాస్వామ్యం అనే మాట మర్చిపోవాల్సిందే. మనుగడ ప్రశ్నార్థకమే.

# ఉద్యోగుల బదిలీలకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్... మార్గదర్శకాలు ఇవే!

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియకు ఏపీ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఉద్యోగుల బదిలీలపై గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మే 16వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల బదిలీలను చేపట్టేందుకు ఆర్థిక శాఖ అనుమతినిచ్చింది. ఇందుకు అనుగుణంగా, ఆయా ప్రభుత్వ శాఖల్లో బదిలీలకు సంబంధించిన అర్హతలు, ప్రాధాన్యతలపై విధివిధానాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం... ఒకే స్థానంలో ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను కచ్చితంగా బదిలీ చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. అదేవిధంగా, పదోన్నతి పొందిన తర్వాత కూడా ఒకే ప్రాంతంలో ఐదేళ్లుగా కొనసాగుతున్న వారికి సైతం ఈ బదిలీలు వర్తించనున్నాయి. అయితే, ఐదేళ్ల లోపు సర్వీసు ఉన్న ఉద్యోగులు వ్యక్తిగత అభ్యర్థనల మేరకు బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న ఉద్యోగులకు బదిలీల నుంచి మినహాయింపు లేదా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది (2026) మే 31వ తేదీలోగా పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులకు ఈ సాధారణ బదిలీల నుంచి మినహాయింపు లభిస్తుంది. దృష్టి లోపం కలిగిన (అంధులైన) ఉద్యోగులు కోరుకుంటే, వారి బదిలీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మానసిక వికాస సమస్యలున్న పిల్లల తల్లిదండ్రులైన ఉద్యోగులకు, వారి విజ్ఞప్తి మేరకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు. అంతేకాకుండా, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు, వారు కోరిన పక్షంలో బదిలీల్లో ప్రాధాన్యత దక్కుతుంది. వైద్యపరమైన కారణాలతో బదిలీ కోరే ఉద్యోగుల అభ్యర్థనలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. వితంతువులైన ఉద్యోగినులు వారి వినతి మేరకు బదిలీల్లో ప్రాధాన్యం పొందుతారు. భార్యాభర్తలైన ఉద్యోగులు (స్పౌజ్ కేసులు) ఒకేచోట లేదా సమీప ప్రాంతాల్లో పనిచేసేలా వారి బదిలీలకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

